అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..




స్త్రీశక్తి పథకానికి జెండా ఊపిన సిఎం చంద్రబాబు

7లో


WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్ Cell:9701249103



సంపుటి - 2 సంచిక -141 శనివారం16 ఆగస్టు 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -7 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# నీటి వాటాలలో రాజీలేదు



## గోల్కొండ కోటలో త్రివర్ణ పతకాం ఎగురేసిన సిఎం రేవంత్

- కృష్ణ,గోదావరి జలాలను పూర్తిగా వినియోగిస్తాం
- హైడ్రాతోనే హైదరాబాద్‌కు రక్షణ
- కాళేశ్వరంతో అప్పలకుప్ప చేసిన గత ప్రభుత్వం
- గోల్కొండ నుంచి సిఎం రేవంత్ ప్రసంగం
- సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన
- ఆలోచనలో స్పష్టత .. అమలులో పారదర్శకత
- రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యాంతో పరిపాలన
- అధికారం చేపట్టగానే ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం
- ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలకు పెద్దపీట
- 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం
- 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ
- తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు
- డ్రగ్స్‌పై దాడితో యువతను మత్తు నుంచి విముక్తి చేస్తున్నాం..



2లో.

# దేశ రక్షణకు 'సుదర్శన చక్రం'



- ఎర్రకోట నుంచి ప్రధాని మోదీ ప్రకటన
- 2035 నాటికి అత్యాధునిక ఆయుధ వ్యవస్థ అభివృద్ధి లక్ష్యం
- కీలక ప్రాంతాలకు పటిష్ఠమైన భద్రతా కవచం ఏర్పాటు
- శ్రీకృష్ణుడి ఆయుధం స్ఫూర్తితో ఈ మిషన్‌కు నామకరణం
- యువతకు పిఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన
- దీపావళి నుంచి జిఎస్టీ సవరణలు అమలు
- ఎర్రకోటపై జెండా ఆవిష్కరించి..ప్రసంగించిన ప్రధాని మోడీ

2లో.



# ట్రంప్-పుతిన్ సమావేశం..

2లో.

## కనీవినీ ఎరుగని భద్రత!

- ట్రంప్-పుతిన్ కీలక భేటీకి వేదికగా అలస్కా
- వారం రోజుల వ్యవధిలోనే హడావుడిగా ఏర్పాట్లు
- ఒకరికి మించి ఒకరు.. అమెరికా-రష్యా ఏజెంట్ల మధ్య నువ్వానేనా అన్నట్టు ఏర్పాట్లు

# గుడ్ గవర్నెన్స్‌తో పట్టాలపైకెక్కిస్తున్నాం

- ఎగువ నుంచి వరదను,బురదను భరిస్తున్నాం
- వృధానీటిని వాడుకుంటే తప్పేంటి
- రాయలసీమను సస్యశ్యామలం చేస్తాం
- బనకచర్లతో ఎవరికీ నష్టం లేదన్న చంద్రబాబు
- రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యం
- ఎపికి పెట్టుబడుల వెల్లువ



విజయవాడ,**ఆగస్టు15(జర్నలిస్ట్ వార్త):**
గత వైకాపా ప్రభుత్వం ఏపీ బ్రాండ్‌ను నాశనం చేసింది. వ్యవస్థను నిర్వీర్యం చేసింది. దీంతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి పోయింది. రూ.10 లక్షల కోట్ల అప్పులు, బకాయిలతో ఆర్థిక విధ్వంసం చేశారు. ఆ ఐదేళ్లు ఎక్కడా అభివృద్ధి జరగలేదని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మిగతాది 2లో...

## రాజ్‌భవన్‌లో ఎట్ హెూమ్...

### హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాజ్‌భవన్‌లో ఎట్ హెూమ్ కార్యక్రమం జరిగింది.
గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఏర్పాటు చేసిన తేనీటి విందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, శాసనసభ్యులు, వివిధ పార్టీల నాయకులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారిని గవర్నర్, ముఖ్యమంత్రి ఆప్యాయంగా పలకరించారు.

# మళ్లీ మూడు రోజుల పాటు వర్షాలు..



విశాఖపట్నం, ఆగస్టు 15: బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. అది దక్షిణ ఒడిశా, ఉత్తర కోస్తా తీరాలు, వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతం ఆనుకుని ఉన్న ప్రాంతాలలో కొనసాగుతోందని విశాఖపట్నం తుఫాన్ హెచ్చరిక కేంద్రం అధికారి నాగభూషణం వెల్లడించారు. వీటి ప్రభావంతో రాగల మూడు రోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. అయితే శుక్రవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశముందని చెప్పారు. ఈ నేపథ్యంలో తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొన్నారు. అలాగే కోస్తా తీర ప్రాంతంలోని అన్ని ప్రధాన పోర్టులలో మూడవ నెంబర్ ప్రమాద హెచ్చరిక ఇప్పటికే జారీ చేశారని వివరించారు. చేపల వేటకు సముద్రంలోకి వెళ్లవద్దంటూ మత్స్యకారులకు సూచించారు.



## శూన్యం నుంచి సునామిని

# సృష్టించిన కేసీఆర్

### ఉద్యమ నిర్మాణం ఆశామాషీ వ్యవహారం కాదు

### ప్రజా యోధుడు పుస్తకావిష్కరణలో కెటిఆర్

హైదరాబాద్,**ఆగస్టు15(జర్నలిస్ట్ వార్త):**
శూన్యం నుంచి సునామిని సృష్టించిన నాయకుడు కేసీఆర్ అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ ప్రశంసించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను భారత పార్లమెంట్‌కు చేరేలా ఉద్యమ నిర్మాణాన్ని చేయడం ఆశామాషీ వ్యవహారం కాదు. 'తల్లికి జన్మనిచ్చిన తనయుడు ఇతడు' అని గోరటి వెంకన్న కేసీఆర్‌ను ప్రశంసించడం ఏమాత్రం అతిశయోక్తి కాదు అని కేటీఆర్ అన్నారు. మహేంద్ర తోటకూరి రచించిన ప్రజా యోధుడు పుస్తకాన్ని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆవిష్కరించి మాట్లాడారు. 2004లో భారతదేశానికి తిరిగి వచ్చి ఉద్యోగం చేస్తూనే 2006 వరకు జయశంకర్ సార్, విద్యాసాగర్ సార్, కేసీఆర్‌తో గడిపే అవకాశం దక్కింది. ఈ రెండు సంవత్సరాల కాలంలో చాలా అనుమానాలు, సందేహాలను . మిగతాది 2లో...

# పారదర్శకతతోనే అభివృద్ధి పరుగులు

- హైదరాబాద్ అభివృద్ధిలో ఎందరిదో పాత్ర
- పెట్టుబడుల కోసం తిరుగుతూ..సొంతవారిని వదులుకుంటామా
- క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్




2లో.

# నీటి వాటాలలో రాజీలేదు

హైదరాబాద్,**ఆగస్టు15(జర్నలిస్ట్ వార్త):** సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన అని, దీనికి చరిత్రే సాక్ష్యం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ.. తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టాం అని చెప్పారు. ద్విముఖ విధానంతో తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. తమ ఆలోచనలో స్పష్టత ఉందని, అమలులో పారదర్శకత ఉందన్నారు. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని తాము ఎంచుకున్నాం అని సీఎం చెప్పారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. అంతకుముందు అమరవీరులకు నివాళి అర్పించారు. భారత ప్రజలకు 79వ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..దేశ స్వాతంత్య్రం కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్య్ర పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసింది. మహాత్ముడి సారథ్యంలో బయట శతృవులైన బ్రిటీషర్లపై యుద్ధం గెలిచాం. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నాం. ఆనాడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేసిన ప్రసంగం కోట్ల మంది భారతీయులను ఐక్యం చేసి, లక్ష్యం వైపు నడిచేలా చేసింది. కేవలం ప్రసంగాలు ఇవ్వడంతోనే సరిపెట్టలేదు, ఆ దిశగా కార్యచరణ తీసుకుని దేశ పురోగతికి బలమైన పునాదులు వేశారు. దృఢమైన ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, గణతంత్ర దేశంగా భారత్‌ను నిలబెట్టడంలో గొప్ప రాజనీతిజ్ఞత ప్రదర్శించారు. పంచవర్ష ప్రణాళికల ద్వారా వ్యవసాయ, పారిశ్రామిక, వైజ్ఞానిక, సాంకేతిక రంగాల్లో దేశాన్ని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దారు. ఆ నాటి స్ఫూర్తిని, ఆ మహనీయుల వారసత్వాన్ని కొనసాగిస్తూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యాలతో మేం పరిపాలన సాగిస్తున్నాం. స్వాతంత్య్రం సిద్ధించే సమయానికి దేశం అల్లకల్లోల పరిస్థితుల్లో ఉంది. శూన్యం నుండి మన ప్రయాణం మొదలైంది. శిఖరాలే లక్ష్యంగా సంకల్పం తీసుకుని మన పెద్దలు ఈ దేశాన్ని ముందుకు నడిపించారు. ఈ రోజు మనం చూస్తున్న ఆధునిక భారతం ఐదేళ్లలోనో, పదేళ్లలోనో సాధించిన విజయం కాదు. దీని వెనుక 79 ఏళ్ల కఠోర శ్రమ ఉంది. ఎందరో గొప్ప నాయకుల త్యాగం, చెమట, రక్తం ఉంది. ఈ సుదీర్ఘ ప్రస్థానం తర్వాతే నేడు మనం ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా




అవతరిస్తున్నాం. వారు అందించిన ఈ ఘనమైన వారసత్వాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లడం మన ముందున్న కర్తవ్యం. ఆ బాధ్యత నిర్వర్తించడంలో నేను సదా సిద్ధంగా ఉంటాను. ఆ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని సీఎం రేవంత్ చెప్పారు.

నీటి కోసమే ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని కృష్ణా, గోదావరి నదుల్లో తెలంగాణ వాటాలోని ప్రతి చుక్కా నీటిని తీసుకుంటామని పేర్కొన్నారు. ఎవరి ఒత్తిడికి లొంగేది లేదు.. బెదిరేది లేదని.. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను తీసుకుని తీరుతామని తేల్చి చెప్పారు. 4 కోట్ల ప్రజల పక్షాన తెలంగాణ హక్కులను సాధించుకుంటామన్నారు. తెలంగాణకు నీరు ఇచ్చాకే మిగితా ఎవరి-కై-నా ఇచ్చేదన్నారు. ఎవరెన్నీ కుట్రలు చేసిన తిప్పికొట్టే బాధ్యత మాదని అన్నారు. హైదరాబాద్ తెలంగాణకు బలమని.. రాష్ట్ర రాజధానిలో సగర్వంగా మిస్ వరల్డ్ కాంపిటీషన్ నిర్వహించుకున్నామని గుర్తు చేశారు. ప్రపంచ నగరాలతో పోటీ- పడేలా హైదరాబాద్‌ను మరింత తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేయాలని.. ఇందు కోసం తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంటరీని రూపొందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంటరీని ఈ ఏడాది డిసెంబర్ కల్లా రిలీజ్ చేసి జాతికి అంకితమిస్తామని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం గోదావరిలో కలిసిపోయిందని విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు హైడ్రాను అస్త్రంగా వాడుకుంటున్నాయని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు కురుసినప్పుడు గతంలో పరిస్థితికి, ఇప్పటి పరిస్థితికి భేరీజు వేడుకోండన్నారు. ఎంత భారీ వర్షం పడినా గంటా, రెండు గంటల వ్యవధిలోనే ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించి.. వరద నీటిని మళ్లించడంలో హైడ్రా బాగా పని చేస్తోందని ప్రశంసించారు. అక్రమ నిర్మాణాల విషయంలో చర్యలు తీసుకోవడం, చెరువుల పునరుద్ధరణలో హైడ్రా సమర్థవంతంగా పని చేస్తోందన్నారు. హైడ్రా అవసరాన్ని హైదరాబాద్ గుర్తిస్తోందని, హైడ్రాను బూచిగా చూపి రాజకీయ లబ్ది పొందాలనుకోవడం దుర్మార్గం అని విమర్శించారు. పేదలు మురికి కూపంలో జీవితాలు వెల్లదీయాలని సంకుచితంగా ఆలోచించే వాళ్లే హైడ్రాను వ్యతిరేకిస్తూ దానిని ఒక బూచిగా చూపిస్తూ పేదల్లో అలజడి సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. ఇప్పటి వరకు హైడ్రా 13 పార్కులు, 20 సరస్సులను ఆక్రమణల నుంచి రక్షించింది. అంబర్ పేట బతుకమ్మ కుంటను పునరుద్ధరించింది. 30 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కాపాడింది. ఈరోజు సామాన్య ప్రజలు హైడ్రాకు పాలాభిషేకం చేస్తున్నారు. మేం అధికారం చేపట్టే నాటికి వారసత్వంగా 8 లక్షల 21 వేల 651 కోట్ల అప్పులు, బకాయిలుగా మిగిల్చి వెళ్లారు. దీనిలో 6 లక్షల 71 వేల 757 కోట్ల అప్పులు.. ఉద్యోగుల, ఇతర పథకాలకు సంబంధించిన బకాయిలు 40 వేల 154 కోట్లు-. ఎస్సీ, ఎస్టీ సబ్ ఎ÷-లాన్, సింగరేణి, విద్యుత్ ఇతర విభాగాలకు చెల్లించాల్సిన బకాయిలు లక్షా 9 వేల 740 కోట్లు-. గత పాలకులు చేసిన అప్పును సర్వీస్ చేయడానికి ఇప్పటి దాకా అసలు రూపేణా లక్షా 32 వేల 498 కోట్లు-, వడ్డీలకు 88 వేల 178 కోట్లు- అలిసి మొత్తం 2 లక్షల 20 వేల 676 కోట్ల డేట్ సర్వీసింగ్ చేశాం' అని సీఎం చెప్పారు.

## గుడ్ గవర్నెన్స్‌తో పట్టాలపైకెక్కిస్తున్నాం

**(మొదటి పేజీ తరువాయి)**

అవకతవకలు వెలుగుచూస్తున్నాయి. పోలవరం నిలిచిపోయింది. అవరావతి ఆగిపోయింది. పెట్టుబడులు తరలిపోయాయని అన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జాతీయజెండాను ఆవిష్కరించారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ... 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్‌కు మొదటి ముఖ్యమంత్రిగా ప్రజలు తనకు అవకాశం కల్పించారని చంద్రబాబు తెలిపారు. అనుభవం, ప్రజల సహకారంతో కష్టపడి దేశంలో టాప్ 3 రాష్ట్రాల్లో ఒకటిగా ఏపీని నిలిపామన్నారు. 019లో వచ్చిన ప్రభుత్వం 5 సంవత్సరాల పాటు- రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది. 2024 ఎన్నికల్లో ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలవాలి అనే ఎన్డీయే నినాదాన్ని ప్రజలు నమ్మి చరిత్రాత్మక తీర్పునిచ్చారు. నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించారు. 94 శాతం ÷-స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్ షేర్‌తో కూటమిని దీవించారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యంతో పాలన ప్రారంభించాం. మేం అధికారాన్ని చేపట్టిన ఏడాదిలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా, భవిష్యత్తుకు బాటలు వేసేలా పని చేశాం. తొలి సంతకం నుంచి సుపరిపాలన వైపు అడుగు వేశాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో సాగిన ఏడాది పాలన ఎంతో సంతృప్తిని ఇచ్చింది. ప్రజల మద్దతు, మా సంకల్పం, దేవుడి దయతో విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణం చేస్తున్నాం. నేను ఈరోజు సవినయంగా, సగర్వంగా చెబుతున్నా కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి సాటి లేదు.. అభివృద్ధికి అడ్డు లేదు.. సుపరిపాలనకు పోటీలేదు. ఇది రికార్డు.. ఇదే ఆల్-టైమ్ రికార్డు అని మరోసారి చెబుతున్నా. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం. బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం అని అన్నారు. పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా 64 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందించాం. పంద్రాగస్టు వేడుకల్లో బనకచర్లపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు.



## దేశ రక్షణకు 'సుదర్శన చక్రం'

స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, దేశ రక్షణ రంగంలో ఒక చరిత్రాత్మక ప్రకటన చేశారు. భవిష్యత్తులో ఎదురయ్యే ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొనేందుకు 2035 నాటికి 'సుదర్శన చక్ర' పేరుతో ఒక అత్యాధునిక ఆయుధ వ్యవస్థను అభివృద్ధి చేయనున్నట్టు ఎర్రకోట వేదికగా వెల్లడించారు. ఈ శక్తిమంతమైన సాంకేతిక రక్షణ కవచం దేశంలోని అన్ని కీలక ప్రాంతాలకు పూర్తి భద్రత కల్పిస్తుందని ఆయన స్పష్టం చేశారు.శ్రీకృష్ణుడి ఆయుధమైన సుదర్శన చక్రం స్ఫూర్తితో ఈ మిషన్‌కు పేరు పెట్టినట్టు ప్రధాని తెలిపారు. ఇది భారత రక్షణ వ్యూహంలో ఒక సాహసోపేతమైన మార్పుగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. "మారుతున్న యుద్ధ తంత్రాలకు అనుగుణంగా, వచ్చే పదేళ్లలో దేశానికి ఒక పటిష్ఠమైన సుదర్శన చక్ర కవచాన్ని నిర్మించేందుకు మేము కట్టుబడి ఉన్నాము. 2035 నాటికి ఈ జాతీయ భద్రతా కవచాన్ని విస్తరించి, బలోపేతం చేసి, ఆధునికీకరిస్తాం. ఇందుకోసం దేశం 'సుదర్శన చక్ర మిషన్'ను ప్రారంభిస్తుంది" అని ప్రధాని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

ఈ మిషన్‌లో భాగంగా శత్రువుల దూకుడును అడ్డుకోవడమే కాకుండా, శక్తిమంతమైన ప్రతిదాడి చేసేందుకు వీలుగా కచ్చితమైన లక్ష్యాలను ఛేదించే వ్యవస్థ, అత్యాధునిక ఆయుధ సంపత్తిని సమకూర్చుకోనున్నట్టు ఆయన వివరించారు. రైల్వే స్టేషన్లు, ఆసుపత్రులు, ప్రార్థనా మందిరాలతో సహా దేశవ్యాప్తంగా ఉన్న ముఖ్యమైన ప్రదేశాలన్నింటినీ ఈ జాతీయ భద్రతా కవచం కిందకు తీసుకువస్తామని తెలిపారు.గత పదేళ్లలో అభివృద్ధి చేసిన టెక్నాలజీతో 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాకిస్థాన్ నుంచి వచ్చిన క్షిపణులు, డ్రోన్ల దాడులను భారత్ సమర్థవంతంగా నిలువరించిందని ప్రధాని గుర్తుచేశారు. యుద్ధ రంగంలో టెక్నాలజీ ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో, భారత సైనిక శక్తిని నిరంతరం మెరుగుపరుస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## శూన్యం నుంచి సునామీని సృష్టించిన కేసీఆర్

**(మొదటి పేజీ తరువాయి)**

నివృత్తి చేసుకునే అవకాశం కలిగింది. పార్టీ ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు, చరిత్రలో జరిగిన అంశాలపై అవగాహన పెంచుకున్నాను. రాష్ట్రం సాధించిన తర్వాత ఎవరైనా ఏదైనా మాట్లాడవచ్చు, కేసీఆర్ ఏం చేశాడని కొట్టిపారేయవచ్చు. కానీ 25 ఏళ్ల కిందటి పరిస్థితి మాత్రం ఇలా లేదు. ఆ రోజు కేంద్రంలో వాజపేయి నేతృత్వంలో ఎన్డీఏ అధికారంలో ఉంది. ఎన్డీఏ కన్వీనర్‌గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలంగాణ బద్ధ వ్యతిరేకి చంద్రబాబునాయుడు ఉన్నారు. మరోవైపు తెలంగాణ దుర్భర పరిస్థితికి కారణమైన వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఉంది. ఆ రోజుల్లో కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ చాలా బలంగా ఉండేవి. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం ఒక పార్టీ పెట్టి, రాజకీయ శక్తిగా ప్రజల ఓట్లను ఆయుధంగా చేసుకొని పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లును పాస్ చేయించుకొని రాష్ట్రాన్ని సాధించుకుంటామని చెప్పడం దుస్సాహసం అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు, బీజేపీ వంటి జాతీయ పార్టీలు, తెలుగుదేశం, డీఎంకే వంటి ప్రాంతీయ పార్టీలు మాత్రమే ఇవాళ నిలదొక్కుకున్నాయి. కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు, ప్రపంచమంతా కుగ్రామంగా మారుతుంటే, సరిహద్దులు చెరిగిపోతుంటే ఇంకా ప్రాంతీయ తత్వాలు ఏమిటని విమర్శించారు. పదవి రాకపోతే తెలంగాణ నినాదాన్ని ఎత్తుకుంటారు, పదవి రాగానే ఆ జెండాను పక్కన పెడతారన్న అపనమ్మకం తెలంగాణ సమాజంలో బలంగా ఉండేది. అలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్, టీ-డీపీ, బీజేపీలను తట్టుకొని పార్టీ పెట్టి, రాజకీయ లక్ష్యాలను సాధించాలంటే ఎంత కష్టమో, గమ్యం తెలియని ప్రయాణం ఎలా ఉంటుందో ఒకసారి ఊహించుకోండి. 2001 నుంచి 2014 వరకు ఆయన పడ్డ కష్టం ముందు ఇప్పుడు మనం ఎదుర్కొంటు-న్న కష్టం ఏమాత్రం కాదు. ఎన్నో ప్రతికూల శక్తులు అడ్డంగా ఉన్నప్పుడు, దుర్మార్గమైన రాజకీయ వ్యవస్థ పార్టీని చిదిమివేయాలని చూస్తున్నప్పుడు, తెలంగాణను నడిపే సమర్థత ఉందా అని మనల్ని అవహేళన చేస్తున్నప్పుడు కేసీఆర్ ఒక్కరే తెలంగాణ కోసం నిలబడ్డారు. మన భాష, మన యాసను సినిమాల్లో జోకర్లకు, విలన్లకు మాత్రమే ఉపయోగించారు. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం కొట్లాడాలంటే తెగింపు కావాలి. కలిసి వచ్చే కాలానికి నడిచొచ్చిన కొడుకులా కేసీఆర్ తెలంగాణ కోసం ఉద్యమించారు. ఎన్నో ఎదురుదెబ్బలు తగిలినా ఏ రోజు నమ్మకాన్ని కోల్పోకుండా, ప్రజల మీదనే భారాన్ని ఉంచి, దేవుడి ఆశీర్వాదంతో తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ కొనసాగించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్తున్న తాను తిరిగి తెలంగాణ గడ్డ మీదనే కాలు పెడతానని చెప్పాలంటే దానికి ఎంతో గుండె ధైర్యం కావాలి. 'నేను ఎత్తిన జెండా దించితే రాళ్లతో కొట్టి చంపండి' అని 2001లో జరిగిన సింహగర్జనలో కేసీఆర్ ప్రజలకు చెప్పారు అని కేటీ-ఆర్ గుర్తు చేశారు. ఆరు గ్యారెంటీ-లతో హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ- అమలు చేయని నేటి రాజకీయ నాయకుల మధ్య అలాంటి మాటను ఊహించలేం. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని చెప్పే గుండె ధైర్యం కేసీఆర్‌కు మాత్రమే ఉంది. తెలంగాణ వచ్చాక ఒక అకుంఠిత దీక్షతో రాష్ట్రాన్ని పునర్నిర్మించారు. పల్లెల్లో ఏమేమి ఉండాలో ఆలోచించిన ఒకే ఒక్క నాయకుడు భారతదేశంలో కేసీఆర్ అని గుర్తు చేశారు.

## గెలిస్తే న్యాయం.. ఓడిపోతే అన్యాయమా?

**● ఆంధ్రప్రదేశ్ కు అది డార్క్ సమయం.. వైసీపీ పాలనపై పవన్ విమర్శ**

2019 నుంచి 2024 వరకు ఆంధ్రప్రదేశ్ లో చీకటి పాలన కొనసాగిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆరోపించారు. బ్రిటీష్ పాలన మాదిరిగా నాటి వైసీపీ పాలన సాగిందని అన్నారు. ఈ మేరకు స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా కాకినాడలో జరిగిన వేడుకల్లో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఎంతోమంది మహానుభావుల త్యాగఫలమే స్వాతంత్య్రం అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.

స్వాతంత్య్ర సమరయోధుల స్ఫూర్తిగా కూటమి ప్రభుత్వ పాలన కొనసాగుతోందని వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, పెట్టుబడులు రావాలన్నా శాంతి భద్రతలు బలంగా ఉండాలని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలు ప్రశాంతంగా, నిర్భయంగా, స్వేచ్ఛగా జీవిస్తున్నారని చెప్పారు. తమ ప్రభుత్వంలో మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు. స్త్రీ శక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభించినట్లు పేర్కొన్నారు.

**గెలిస్తే న్యాయం.. ఓడిపోతే అన్యాయమా?**

ప్రతిపక్ష నాయకుల తీరు ఎన్నికల్లో గెలిచినప్పుడు ఒకలా, ఓటమి పాలైతే మరోలా ఉంటుందని పవన్ కల్యాణ్ విమర్శించారు. 'ఓడిపోతే ఓటు చోరీ అంటున్నారు.. గెలిచినప్పుడు ఒక న్యాయం.. ఓడినప్పుడు మరో న్యాయమా?' అని నిలదీశారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ఎవరైనా గొంతెత్తితే దాడులు జరిగేవని ఆరోపించారు. అవినీతికి అలవాటుపడిన వాళ్లు ఏమైనా చేస్తారు, ఎంతకైనా తెగిస్తారని పవన్ కల్యాణ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## పారదర్శకతతోనే అభివృద్ధి పరుగులు

### క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్

హైదరాబాద్,**ఆగస్టు15(జర్నలిస్ట్ వార్త)::** ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ హైటెక్స్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ షోను ఆయన ప్రారంభించారు. మూడు రోజుల పాటు- ఈ ప్రాపర్టీ షో కొనసాగనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. శతాబ్దాలుగా సాగిన హైదరాబాద్ అభివృద్ధిలో ఎంతో మంది పాత్ర ఉందన్నారు. పాలకులు మారినా పాలసీ పెరాలసిస్ లేకపోవడంతో అభివృద్ధి కొనసాగిందని చెప్పారు. రాష్ట్రాభివృద్ధిని పణంగా పెట్టే ఎలాంటి నిర్ణయాలను ఈ ప్రభుత్వం తీసుకోదు. పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాదు.. లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత నాది. దేశ విదేశాలు తిరుగుతూ పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తున్నాం. స్వదేశీ పెట్టుబడుల విషయంలో కొందరు అపోహలు సృష్టిస్తున్నారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన మేము.. ఈ దేశ వాసులను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలని అన్నారు. నేను మధ్యతరగతి మనస్తత్వం ఉన్న వ్యక్తిగా ఆలోచిస్తాను. ప్రజల సంపద కొల్లగొట్టి విదేశాలకు తరలించి దాచుకునే ఆలోచన నాకు లేదు. గత ప్రభుత్వం అధిక వడ్డీ రేట్లకు భారీగా రుణాలు తెచ్చింది. మేం పాత రుణాలను తక్కువ వడ్డీ రేట్లకు రీషెడ్యూల్ చేయించాం. మెట్రో రైలు విస్తరణ కోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాం. మహారాష్ట్రలో 40 విమానాశ్రయాలుంటే.. మనకు ఒక్కటే ఉంది. గత ప్రభుత్వం కొత్త విమానాశ్రయాల గురించి పట్టించుకోలేదు. మేం కేంద్రాన్ని ఎన్నోసార్లు సంప్రదించి రెండు విమానాశ్రయాలు సాధించాం. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్‌కు విమానాశ్రయాలు సాధిస్తాం. రీజినల్ రింగ్‌రోడ్డు, రీజినల్ రింగ్‌రోడ్డు రైలు రింగ్ కోసం కృషి చేస్తున్నామని రేవంత్ తెలిపారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన తాము.. ఈ దేశ, రాష్ట్ర సంస్థలను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలన్నారు. మిమ్మల్ని ఎందుకు వదులుకుంటాం అని, అపోహలు సృష్టించే వాళ్లతో ప్రయాణిస్తే ఇలాగే ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. పెట్టు-బడులకు రక్షణ కల్పించడమే కాదు, లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత తనది అని సీఎం హామీ ఇచ్చారు. ప్రతీ వ్యక్తిని సంతోష పెట్టకపోవచ్చు. నేను మధ్యతరగతి ఆలోచన ఉన్న వాణ్ణి, ఉన్నంతలో సర్దుకుపోయే తత్వం నాది. నేను ఓపెన్ మైండ్‌తో ఉన్నా. నాకు 10 ఆప్షన్స్.. మీకు ఒకటే ఆప్షన్. వైఎస్ ఔటర్ వేసినప్పుడు కూడా ఆరోపణలు చేశారు, అపోహలు సృష్టించారు. ఎవరు ఏం ఆలోచన చేసినా దాని వెనక ఎవరో ఒకరు బెనిఫిట్ అవుతారు. ఫోర్త్ సిటీ- అంటే.. కొందరు ఫోర్ బ్రదర్స్ అంటున్నారు. మీరే కదా నా ఫోర్ బ్రదర్స్. మెట్రో విస్తరణ చేయకపోవడం వల్ల పదేళ్లు వెనక పడ్డం. ఢిల్లీ పోతున్నారు అని లెక్కలు వేస్తున్నారు. అనుమతులు ఇచ్చే వారు ఢిల్లీలోనే కదా ఉన్నది. సీఎంకి ఢిల్లీలో బంగ్లా ఎందుకు ఇచ్చారు. ఫార్మ్ హౌస్ లాగ వాడటానికి ఇవ్వలేదు' అని అన్నారు. కాళేశ్వరం కోసం 11.50కి వడ్డీకి అప్పులు తెచ్చారు. మనం తెస్తమా..?. కాళేశ్వరంపై తెచ్చిన అప్పులో 29 వేల కోట్ల అప్పు కట్టిన ఇప్పటి వరకు. డెట్ రిస్ట్రాక్షన్ ఇవ్వండి అని అడిగా. ప్రధాని మోదీతో మాట్లాడి 7.5 ఇంట్రెస్ట్ కి తగ్గించా. అది నా కమిట్‌మెంట్. జపాన్లో ఏ కంపెనీతో మాట్లాడినా పోర్ట్ కనెక్టివిటీ- అడుగుతున్నారు. 45 కిమీ మేర రింగ్ రోడ్డు ఉంది,

## ట్రంప్-పుతిన్ సమావేశం..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య శుక్రవారం జరగనున్న అత్యంత కీలక సమావేశానికి అలస్కాలోని యాంకరేజ్ నగరం వేదికైంది. కేవలం వారం రోజుల వ్యవధిలోనే ఈ భేటీని ప్రకటించడంతో ఏర్పాట్ల కోసం అమెరికా అధికారులు యుద్ధప్రాతిపదికన పనిచేస్తున్నారు. వందలాది మంది సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు, భద్రతా సిబ్బందితో యాంకరేజ్ నగరం ఒక శత్రు దుర్భేద్యమైన కోటలా మారిపోయింది.ప్రస్తుతం అలస్కాలో పర్యాటక సీజన్ కావడంతో ఈ ఏర్పాట్లు అధికారులకు పెను సవాలుగా మారాయి. నగరంలోని హోటళ్లన్నీ నిండిపోవడం, అద్దెకు కార్లు దొరక్కపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యను అధిగమించేందుకు ఇతర రాష్ట్రాల నుంచి కార్గో విమానాల్లో ప్రత్యేక వాహనాలను, కమ్యూనికేషన్ పరికరాలను, వైద్య సామాగ్రిని యాంకరేజ్‌కు తరలిస్తున్నారు. వందలాది మంది ఏజెంట్లు, సిబ్బంది నగరంలో మోహరించారు.ఈ శిఖరాగ్ర సమావేశం యాంకరేజ్‌లోని అతిపెద్ద సైనిక స్థావరమైన "జాయింట్ బేస్ ఎల్మెన్‌డార్ఫ్-రిచర్డ్‌సన్"లో జరగనుంది. ఈ సైనిక స్థావరానికి పటిష్టమైన భద్రత, నియంత్రిత గగనతలం ఉండటంతో పాటు, ప్రజలకు ప్రవేశం లేకపోవడం భద్రతాపరంగా కలిసివచ్చే అంశమని అధికారులు భావిస్తున్నారు. "ఇది పర్యాటక సీజన్ కావడంతో హోటళ్లు, కార్లకు కొరత ఉంది. సమావేశాన్ని సైనిక స్థావరంలో నిర్వహించడం వల్ల చాలా సమస్యలు తీరాయి" అని అలస్కా గవర్నర్ మైక్ డన్లీవీ తెలిపారు.ఈ సమావేశంలో భద్రతా ఏర్పాట్లు అత్యంత క్లిష్టంగా మారాయి. ఇద్దరు అగ్రనేతలకు వారి వారి దేశాల భద్రతా సిబ్బంది రక్షణగా ఉంటారు. అమెరికా గడ్డపై సమావేశం జరుగుతున్నందున, రష్యా భద్రతా సిబ్బందికి సమానంగా అమెరికా సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు ఉంటారు. "ఒకరి తలుపు మరొకరు తెరవరు, ఒకరి వాహనంలో మరొకరు ప్రయాణించరు. సమావేశ గది బయట 10 మంది అమెరికన్ ఏజెంట్లు ఉంటే, మరోవైపు 10 మంది రష్యా ఏజెంట్లు ఉంటారు.

# విద్యాలయాలే భావిభారత మేధావులకు నిలయాలు.

**5 లక్ష రూపాయలతో అదనపు తరగతి గదుల నిర్మాణం. -దాతలు గడ్డి రవిరేఖ దంపతులు.**





**వేలేరు/ఆగస్టు15(జర్నలిస్ట్ వార్త):**నేటిసమాజానికి విద్యావంతులు మేధావుల కృషి చాలాఅవసరమని ప్రముఖ పారిశ్రామిక వేత్త గడ్డి రవిరేఖ దంపతులు అన్నారు.శుక్రవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని సోడశవల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో అర్థాంగంగా నిర్మాణం పూర్తికాకుండా నిలిచిపోయిన పాఠశాల అదనపు తరగతుల ముఖ్యఅథిధిగా నిర్మాణానికి 5 లక్షల రూపాయల స్వంత కర్చులతో నిర్మాణం పూర్తి చేయించిన సందర్భంగా పాఠశాలలో జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేకలకు హాజరు కాగా ఈసందర్భంగా వారిని గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈసంధర్భంగా గడ్డి రవిరేఖా దంపతులు మాట్లాడుతూ గుడిలేని ఊరు ఉండవచ్చు కానీ బడిలేని ఊరు ఉండొద్దని సూచించారు. పాఠశాల స్థాయినుండే విద్యావంతులు, మేదావులు పుట్టుకొస్తారని వారిద్వారానే సమాజం అన్నిరకాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని చెప్పారు.ప్రైవేట్ పాఠశాలలలో దోపిడికి గురయ్యే బదులు ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసుకుంటే మంచిదని అన్నారు. సోదశపల్లెలోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి తమవంతుగా మరింత ఆర్థిక సహాయసహకారాలు అందిస్తానని దీనికి గ్రామస్తులు కూడా వారి సహాయసహకారలు అందించాలని కోరారు అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, యూనిఫామ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది గ్రామస్తులు కొయ్యడ శ్రీనివాస్, అంగన్వాడి టీచర్ సుభద్రాదేవి, రజిత, కొయ్యడ స్వామి, పాఠశాల అభివృద్ధి చైర్మన్ రజిత, సరిత, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సండ్ర జన్మదిన వేడుకలు





**కల్లూరు/ఆగస్టు15(జర్నలిస్ట్ వార్త):** మునిపాలిటీ కేంద్రం లో మాజీ జడ్పీటీసీ కట్టా అజయ్ బాబు, లక్కినేని రఘు ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు జన హృదయనేత, సత్తుపల్లి హ్యాట్రిక్ ఎమ్మెల్యే, నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పుట్టినరోజు వేడుకలను అంగరంగ వైభముగా జరుపుకున్నారు.ప్రధాన సెంటర్లో భారీ కేక్ కట్ చేసి స్వీట్స్ మిఠాయిలు పంపిణీ చేసి బాణా సంచా లు కాల్చి బిఆర్ఎస్ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరంస్థానిక ప్రభుత్వం హాస్పిటల్ నందు రోగులకు పాలు పండ్లు స్వీట్ లు అందించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు,బి ఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, మండల యువజన శాఖ అధ్యక్షులు పెద కంటి రామకృష్ణ, మేకల కృష్ణ, పెద్దబోయిన మల్లేశ్వరరావు , దేవరపల్లి భాస్కరరావు, సోషల్ మీడియా మండల అధ్యక్షులు చిలంశెట్టి కిరణ్ కుమార్, మాజీ సర్పంచులు గంగవరపు శ్రీనివాసరావు, రాయి సూర్యనారాయణ, కళ్యాణపు కొండలరావు, నందిగాం ప్రసాద్, గొల్లమండల ప్రసాద్, టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు జయ బాబు రెడ్డి బొక్క వెంకటేశ్వర్లు, కట్ట అర్లప్ప, వల్లభనేని శ్రీనివాసరావు,షరాబు వెంకటేశ్వరావు, ఉబ్బన వెంకటరత్నం , షేక్ కమ్లి, సాంబశివరెడ్డి అజ్మీర జమలయ్య, పొట్రూ కిరణ్, బీరెల్లి పురుషోత్తం, జరుపల రాములు, బానోత్ కృష్ణ, పెద్దబో యిన నారాయణరావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు రామవరపు ప్రసాద్, నేపాల్ కృష్ణ, పుసులూరి శ్రీనివాసరావు, ఖమ్మం పాటి రమేష్, ఖమ్మం పాటి పుల్లారావు, బుర్రి నరసింహారావు, ఏనుగుల అంజి, ఇర్ఫాన్, ఎనుముల శివ, ధర్నాసి కరుణాకర్, రాళ్ల బంజర ప్రసాద్, పాలడుగు శంకర్రావు, ఎర్ర బంజర వివిధ గ్రామాల నాయకులు పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై

# ఘోర రోడ్డు ప్రమాదం

**-ఆర్టీసీ బస్సును ఢీకొన్న కంటైనర్ లారీ -30 మంది ప్రయాణికులను గాయాలు**







**రాయపర్తి/ఆగస్టు15(జర్నలిస్ట్ వార్త):**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామ శివారు వరంగల్ - ఖమ్మం జాతీయ రహదారిపై శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.స్థానికులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ నుండి ఖమ్మం వైపు వెళ్తున్న ఖమ్మం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును ఖమ్మం నుంచి వరంగల్ వైపు వెళ్తున్న కంటైనర్ లారీ అతివేగంగా వచ్చి ఢీకొంది. ఈ సంఘటనలో బస్సు డ్రైవర్,కండక్టర్ తో సహా బస్సులో ప్రయాణిస్తున్న సుమారు 30 మంది ప్రయాణికులను గాయాలు అయ్యాయి.బస్సులో సుమారు 44 మందికి పైగా ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం.బస్సును కంటైనర్ లారి బలంగా ఢీకొనడంతో లారీ డ్రైవర్ క్యాబిన్ ఇరుక్కు పోయాడు.క్యాబిన్ లో ఇరుకున్న డ్రైవర్ ను పోలీసులు జేసిబి సహాయంతో బయటకు తీసి అంబులెన్స్ లో హాస్పిటల్ కు తరలించారు.సంఘటన స్థలం దగ్గర కంటైనర్ లారీ, బస్సు రోడ్డుకు అడ్డంగా ఉండడంతో భారీ ట్రాఫిక్ జామ్ అయింది. సుమారు 3 కిలోమీటర్ల మేర రహదారి పై వాహనాలు నిలిచిపోయాయి.సమాచారం అందుకున్న పోలీసులు ఎస్ఐ రాజేందర్ ఆధ్వర్యంలో క్షతగాత్రులను అంబులెన్స్ లో వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రమాదంలో గాయ పడిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ కృష్ణయ్య చికిత్స పొందుతూ మరణించినట్లు సమాచారం.ఘటన స్థలాన్ని జనగామ డీసీపీ రాజామహేంద్ర నాయక్,వర్ధన్నపేట ఏసిపి నర్సయ్య, సీఐ శ్రీనివాసరావు లు పరిశీలించారు.

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

ఆర్టీసీ బస్సును కంటైనర్ లారీ ఢీకొట్టడంతో ప్రయాణికులు తీవ్ర గాయాలు అయ్యాయి.విషయం తెలుసుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.ప్రమాదం లో గాయ పడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని వర్ధన్నపేట హాస్పిటల్ సూపరింటెంట్ కు సూచించారు.ఆమె వెంట మాజి టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మల కళ్యాణ్, రాజేంద్రప్రసాద్, తదితరులు ఉన్నారు.



## జాతీయ జెండా ఆవిష్కరణకు నోచుకోని

# నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం




**నర్సంపేట/ఆగస్టు15(జర్నలిస్ట్ వార్త):** భారతదేశ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గత 79 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా పండుగ వాతావరణంలో జరుపుకుంటున్న జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నర్సంపేట ప్రథమ పౌరునిగా పిలుచుకునే ఎమ్మెల్యే ప్రజల చేత ఎన్నుకోబడి ప్రభుత్వ కార్యాలయంగా పిలుచుకొనబడిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ జరగకపోవడం నియోజకవర్గ ప్రజల దురదృష్టంప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల చేత ఎన్నుకోబడి ప్రభుత్వ కార్యాలయంలో కార్యకలాపాలు నిర్వహిస్తు ప్రభుత్వం చేత జీతభత్యాలు తీసుకుంటూ జెండా ఆవిష్కరణ జరుపకపోవడం చట్టరీత్యా నేరంగా కూడా ప్రజలు భావిస్తున్నారు...నియోజకవర్గ ప్రజలు కోరుకున్న మార్పు బహూశా జాతీయ జెండా ఆవిష్కరణ చేయకపోవడమేనా..? దేశభక్తి, జాతీయ భావం కలిగిన ప్రతి పౌరుడు విధిగా నిర్వాయించవలసిన కర్తవ్యాన్ని నేడు ప్రజల చేత ఎన్నుకోబడిన వ్యక్తులు నిర్వహించకపోవడం ముమ్మాటికి చట్టవిరుద్ధమే.? అని ప్రజలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.




# మున్సిపల్ కార్యాలయం లో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ కమీషనర్ ఇమ్మడి సుధీర్ కుమార్**

**వర్ధన్నపేట/ఆగస్టు15(జర్నలిస్ట్ వార్త):** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మున్సిపల్ కమీషనర్ ఇమ్మడి సుధీర్ కుమార్ మున్సిపల్ కార్యాలయం లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి నిత్యావసర సరుకులు పంపిణి చేయశారు.ఈ కార్యక్రమములో మున్సిపల్ ఉద్యోగులు, రాజకీయ పార్టీల నాయకులు,ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




## నవగ్రహ శివలింగ ప్రతిష్టాపనకు ముందుకొచ్చిన దాతలు నగదు అందజేత

**గణపురం/ఆగస్టు15(జర్నలిస్ట్ వార్త):**గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో త్వరలో రానున్న కార్తీకమాసంలో ఆలయంలో నవగ్రహ శివలింగ విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాన్ని జరపనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ తెలిపారు ప్రతిష్టాపన కార్యక్రమానికి శ్రావణ శుక్రవారం సందర్భంగా గణపురం మండల కేంద్రానికి చెందిన సంద నివేదిత. కుమారస్వామి. దంపతులు రూ .20 000 అదేవిధంగా మండ స్వప్న చంద్రమౌళి గౌడ్ దంపతులు రూ.20 000 ను ఆలయ కమిటీ అధ్యక్షులు కి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**రాయపర్తి/ఆగస్టు15(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కిషన్,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ రాజేందర్,అమరవీరుల స్తూపం వద్ద బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ రామచంద్రారెడ్డి, రైతు వేదిక ఆవరణలో మండల వ్యవసాయ అధికారి వీరభద్రం, వెటర్నరీ హాస్పిటల్ వద్ద వెటర్నరీ డాక్టర్ శృతి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడు కృష్ణమూర్తి,ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సతీష్, జాతీయ జెండాను ఆవిష్కరించి స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చేల్లోజు వెంకట చారీ, మాజీ ఎంపీపీ నాగపూరి రాంబాబు,మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రాంచందర్,రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి లిచందు రాము, చిన్నల ఉప్పలయ్య,గబ్బేట యాకయ్య, యాదగిరి,కుందూరు యాదగిరి రెడ్డి, పనికిర మల్లయ్య, గుడ్ల గురునాథం, ఎనగందుల యాదగిరి, బల్లెం యాదగిరి, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, చిలువేరు సాయి గౌడ్, మైస వెంకటేశం, పెద్దగోని జీవన్, శ్రీనివాస్ నాయక్, చందు లక్ష్మన్, ఐత జంపి, ఎండీ యకూబ్, పిరని రవీందర్, పిరని రాజు, గుండె రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

## రఘుపతి చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర నివాళులు



**గణపురం/ఆగస్టు15(జర్నలిస్ట్ వార్త):** గణపురం మండల కేంద్రానికి చెందిన గాజర్ల రాజు తండ్రి గాజర్ల రఘుపతి మొదటి సంవత్సరికం కార్యక్రమానికి హాజరై రఘుపతి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలీసాని నరసింహారావు, మాజీ పాక్స్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ లు నడిపెల్లి మధుసూదన్ రావు, పెంచల రవీందర్, తోట మానస శ్రీనివాస్, పల్లెబోయిన సదయ్య, కట్ల శంకరయ్య, మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, నాయకులు దాసరి రవి ఈడబోయిన సంతోష్, శ్రవణ్, సాయి, హాఫీస్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ మండలంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవాలు





**హనుమకొండ బ్యూరో /ఆగస్టు15 ధర్మసాగర్ (జర్నలిస్ట్ వార్త):**హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని అన్ని గ్రామాల్లో యువత యువకులు ప్రభుత్వ అధికారులు వివిధ పార్టీల నాయకులు శుక్రవారం 79 వా స్వాతంత్ర దినోత్సవాలను జాతీయ జెండాలు ఎగురవేసి ఘనంగా జరుపుకున్నారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సదానంద, మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో అనిల్ కుమార్, స్థానిక సిఐ ప్రవీణ్ కుమార్ జాతీయ జెండాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. స్వాతంత్రం కోసం ఎందరో అమరులయ్యారని వారిచ్చిన స్వతంత్రాన్ని మనం అనుభవించడం జరుగుతుందని అమరులను ఎప్పటికీ గుర్తుకు చేసుకోవాలని అన్నారు. స్వాతంత్ర ఫలాలు నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ప్రతి వ్యక్తికి అందుతున్నాయని తెలిపారు.

# ఓటు చోరీ చేసి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజేపి.

**-ఓటు చోరీ ప్రజాస్వామ్యంపై దాడి.**

**-కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గట్ల గణేష్.**



**,బయ్యారం/ఆగస్టు15 (జర్నలిస్ట్ వార్త):**రాహుల్ గాంధీ లేవనెత్తిన ఓటు చోరీ చేసినట్టు సుప్రీం కోర్టు తీర్పుతో రుజువైందని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గట్ల గణేష్ అన్నారు.శుక్రవారం గణేష్ మాట్లాడుతు బీహార్ లో 65 లక్షల తొలగించిన ఓట్లను వెబ్సైట్లో పెట్టాలని,వాటిని తొలగించడానికి గల కారణాలను తెలియజేయాలని, దేశవ్యాప్తంగా బిజెపి పార్టీ ఓటు చోరీ చేస్తున్న విషయాన్నీ మన కాంగ్రెస్ నాయకులు వెలికితీసి ప్రజల ముందు పెట్టారన్నారు.ఇది దేశ ప్రజల హక్కులపై దాడనీ అన్నారు.ఇది రాజ్యాంగంపై దాడని,బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసి, నియంతృత్వాన్ని పెంచుకోవాలని చూస్తోందనీ,ఓటు హక్కు కోసం అడిగిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అరెస్ట్ చెయ్యడం ప్రజాస్వామ్యంలో సహించరాని నేరమని అన్నారు.దేశంలో ప్రతిపక్షాన్ని అణగదొక్కి ప్రజల స్వరాన్ని మూయాలన్న బీజేపీ కుట్రలు ఎప్పటికీ సఫలం కావని, కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం, రాజ్యాంగం కోసం చివరి శ్వాస వరకు పోరాడుతుందని తెలిపారు.ఓటు హక్కును కాపాడటమే నిజమైన దేశభక్తి అని,ఈ పోరాటం రాబోయే రోజుల్లో మరింత ఉధృతం కానుందని హెచ్చరించారు.సత్యాన్ని ఎప్పటికీ అణచలేరని,సత్యం ఎప్పటికీ గెలుస్తుందనీ తెలిపారు.దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడే పోరాటంలో కాంగ్రెస్ పార్టీ వెనుకడుగు వేయదని,ప్రజల ఓటు హక్కు కాపాడే వరకు ఈ ఉద్యమం కొనసాగుతుందని పేర్కొన్నారు.

# ఏఐసీసీ,పిఏటీ ల ఆధ్వర్యంలో సండ్ర జన్మదిన వేడుకలు



**కల్లూరు/ఆగస్టు15(జర్నలిస్ట్ వార్త):** పట్టణ పరిధిలో శ్రీ లక్ష్మీ గ్రాండ్ రెస్టారెంట్(రజినికాంత్ రెస్టారెంట్) లో ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఎనోష్ కుమార్ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గ దైవ సేవకులతో కలసి పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రైతు బాంధవుడు ప్రియతమ జన నేత మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎనోష్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో దైవ సేవకుల ఆత్మ గౌరవం కాపాడిన గొప్ప నాయకుడనినియోజకవర్గ అభివృద్ధి ప్రదాత నియోజకవర్గం నుండి మూడుసార్లు వరుసగా గెలిచిన ప్రజల అభిమాన నాయకుడు అని కొనియాడారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సండ్ర వెంకట వీరయ్య కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దైవ సేవకులందరూ సండ్ర వెంకటవీరయ్య కి మంచి ఆరోగ్యం ఏసుక్రీస్తు ప్రభు కలుగచేయాలని వారి కుటుంబ క్షేమం కొరకు ప్రత్యేకమైన ప్రార్ధనలు చేశారు. కార్యక్రమంలో ఏఐసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాసి బాలరాజు, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, తల్లాడ,కల్లూరు,పెనుబల్లి, సత్తుపల్లి, వెంసూర్ మండలాల దైవ సేవకులు,నాయకులు పాల్గొన్నారు.

# ఫ్రొబెల్ మోడల్ హైస్కూల్లో 79 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు





**గణపురం/ఆగస్టు15(జర్నలిస్ట్ వార్త):** గణపురం మండల కేంద్రంలో గల ఫ్రొబెల్ మోడల్ హైస్కూల్ లో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ముందుగా పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ జెండా ఆవిష్కరించారు. పావురాలను ఎగురవేయడం వల్ల విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఆనందంతో ఉత్సాహంతో పాఠశాల ఆవరణ కోలాహలంగా మారిపోయింది పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు పేరెంట్స్ ఈ కార్యక్రమానికి హాజరై జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ సార్ గారు మాట్లాడుతూ ఆనాటి మహానుభావుల త్యాగఫలం వల్ల ఈరోజు మనం స్వాతంత్రం సిద్ధించుకొని 79 సంవత్సరాలు అయిందని అభివృద్ధి పథంలో ప్రపంచంలోనే ముందుకు సాగిపోతున్నాము కాబట్టి విద్యార్థులు కూడా కష్టపడి చదివి భవిష్యత్తులో దేశానికి ప్రపంచానికి మనం పేరు తీసుకురావాలని కోరారు విద్యార్థులు మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను కట్టుబాట్లను అలవర్చుకొని భవిష్యత్ తరాలకు అందించాలని కోరారు అలాగే మీరు చైతన్యవంతులై దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని కోరారు అనంతరం మేనేజ్మెంట్ ఉపాధ్యాయులు విద్యార్థులు ఉపన్యాసాలు కల్చరల్ ప్రోగ్రామ్స్ జరిగాయని తెలిపారు.

# ఘనంగా హుజూరాబాద్ నియోజకవర్గము లో జనహృదయ నేత వొడితల ప్రణవ్ జన్మదిన వేడుకలు

**- నియోజకవర్గ వ్యాప్తంగా అంబరాన్నంటిన సంబరాలు.**

**హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయజెండా ఎగురవేసిన వోడితల ప్రణవ్.**

**సోషల్ మీడియా వేదికగా పలువురు ప్రముఖుల శుభాకాంక్షలు. - మండల,పట్టణ,యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు**

**- నియోజకవర్గ వ్యాప్తంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అభిమానులు.**





**హుజురాబాద్/ఆగస్టు15(జర్నలిస్ట్ వార్త):** ప్రజా సంక్షేమం కాంక్షించి రాజకీయాల్లోకి వచ్చిన అతి తక్కువ సమయంలో,ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ కేపబులిటి ఉన్న లీడర్ గా ఎదిగిన నాయకుల్లో వోడితల ప్రణవ్ ఒకరు. శుక్రవారం రోజున వోడితల ప్రణవ్ జన్మదినం సందర్భంగా ఆయన నివాసంలో అర్ధరాత్రి నుండే పుట్టిన రోజు వేడుకలు కాంగ్రెస్ అభిమానులు,
కార్యకర్తల కోలాహలాల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.అనంతరం జాతీయ జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్య కోసం కృషి చేసిన వారిని స్మరించుకోవాలని,వారి అడుగుజాడల్లో నడుస్తూ ముందుకు వెళ్ళాలని సూచించారు.దేశ స్వాతంత్ర్యం రోజు తన పుట్టిన రోజు కావడం సంతోషంగా ఉందని,కార్యకర్తలు అభిమానులు తనపై చూపిస్తున్న ప్రేమ వెలకట్టలేదని అన్నారు.నమ్మిన సిద్ధాంతం కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టి చూసుకుంటానని అన్నారు.

### రక్తదాన శిబిరాలు ఏర్పాటు.

జన్మదిన సందర్భంగా హుజూరాబాద్,జమ్మికుంట పట్టణాల్లో మండల,యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేశారు.ఈ రక్తదాన శిబిరాల్లో ఆయన పాల్గొన్నారు.

### దేవాలయాల్లో ప్రత్యేక పూజలు..

హుజూరాబాద్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్.ఆయన జన్మదిన సందర్భంగా తన స్వగ్రామం సింగపూర్ లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం హుజూరాబాద్ పట్టణంలోని హనుమాన్ దేవస్థానంలో,అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామిదేవాలయంలో,జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### ఉచిత అన్నదాన కార్యక్రమాలు

ప్రణవ్ పుట్టినరోజు సందర్భంగా పలువురు అభిమానులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.నియోజకవర్గవ్యాప్తంగా పలు కూడలిలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాలు ప్రారంభించారు.ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

# ఘనంగా79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**భూపాలపల్లి /ఆగస్టు15(జర్నలిస్ట్ వార్త):**
ప్రజలు ఇచ్చిన శక్తి, సామర్థ్యాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని సంక్షోభం నుండి సంక్షేమం వైపు ... విధ్వంసం నుండి వికాసం వైపు నడిపిస్తున్నామని రాష్ట్ర ట్రై కార్ ఛైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్ తెలిపారు.జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో జరిగిన79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథి గా విచ్చేసిన ఆయన పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బ్రిటీష్ బానిస సంకెళ్లు తెంచి స్వేచ్ఛావాయువులు పీల్చుకున్న ఈ రోజు మనందరికీ పండుగ రోజని, మన దేశ అస్థిత్వానికి, ఆత్మగౌరవానికి సగర్వంగా మువ్వన్నెల జెండా ఎగరేసిన ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు అని అన్నారు. ఈ రోజు అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యం ఎందరో మహనీయుల త్యాగ ఫలమని, సుధీర్ఘ పోరాటాల ఫలితం ఈ స్వాతంత్ర్యం అన్నారు. ఎందరో మహనీయుల త్యాగాలకు వెలకట్టలేని బహుమతి ఈ స్వాతంత్ర్యం, అటువంటి మహానీయులందరి త్యాగాలను స్మరించుకుంటూ జిల్లా ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియచేశారు. స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన మహనీయుల స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచస్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్-2047 విజన్ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించినట్లు ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, అటవీ అధికారి నవీన్ రెడ్డి,అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటన్ సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీవో రవి, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాలు చిరస్మరణీయం

**రాయపర్తి/ఆగస్టు15(జర్నలిస్ట్ వార్త):** స్వాతంత్ర్య పోరాటంలో మహనీయుల త్యాగాలు చిరస్మరణీయం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలం నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్రం అని అన్నారు. బ్రిటిష్ బానిస సంకెళ్లను తెంచుకొని భారతమాత స్వేచ్ఛ



వాయువులను పీల్చుకుంటూ స్వతంత్ర దేశంగా వెలసిన చారిత్రాత్మక రోజు అని అన్నారు. స్వాతంత్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హయ్యా నాయక్, మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, మాచర్ల ప్రభాకర్, పెండ్లి మహేందర్ రెడ్డి, వనజ రాణి, ఉల్లెంగు ల యాదగిరి, చిర్ర మల్లయ్య, మచ్చ నిలయ్య, ఎండీ నయీమ్, కందికట్ల రాజయ్య, ఐరెడ్డి ఎల్లా రెడ్డి, గారె బిక్షపతి, గుగులోత్ యాకుబ్, గారే ఉప్పల స్వామి, ఎండీ గౌస్ ఖాన్, ఎస్ కె రఫీక్, పిరని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తడి పోస్తున్న పాకాల సరస్సు పూజలు చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట/ఆగస్టు15(జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట నియోజకవర్గం గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో నర్సంపేట నియోజకవర్గం లోని పాకాల సరస్సు అలుగుపోయడంతో ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవరెడ్డి పాకాల కట్ట మైసమ్మకు కుంకుమ పసుపులతో పూజలు చేసి అనంతరం పాకాల అలుగులో ప్రవహిస్తున్న గంగమ్మకు కుంకుమ పసుపు పుష్పాలను సమర్పించి గంగమ్మ తల్లిని శిరస్సుపై చల్లుకొని అభివందనం చేశాడు. అనంతరం పాకాల మత్తడి పోస్తుండగా చూసేందుకు వచ్చిన పర్యాటకులంతా ఎంతో ఆహ్లాదకరంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి తో సెల్ఫీలు ఫోటోలు దిగారు. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ అధికారికంగా 25 వేల ఎకరాలు అనధికారికంగా 35 వేల ఎకరాల భూమి సాగు నీరు అందించే ఈ పాకాల సరస్సు నాటి కాకతీయులు ఇచ్చిన వరమని దానికి ప్రతి ఏటా వర్షుడు తోడై ఈ ప్రాంత ప్రజలకు మాకు ఆశీర్వాదం అందిస్తున్నారని అత్యధిక



దిగుబడినిస్తూ ప్రతి సంవత్సరం రెండు పంటలతో ఈ ప్రాంతం విరసిల్లే విధంగా సాగుతుందని అన్నారు అతి త్వరలో పాకాల ఆయకట్టు కాలువలను అభివృద్ధి చేయడంతో పాటు రైతులకు ఇబ్బందులు కలగకుండా నీరందించేందుకు కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖానాపురం మండల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## దేశం కోసం ప్రాణాలు అర్పించిన
# మహనీయుల త్యాగాలు మరువలేనివి

**-జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్**



**భూపాలపల్లి/ఆగస్టు15(జర్నలిస్ట్ వార్త):** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్ గారు, సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. "బ్రిటీష్ పాలన నుండి మనకు స్వాతంత్ర్యం లభించి నేటితో 78 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సుదీర్ఘ ప్రయాణంలో దేశం ఎన్నో రంగాలలో అభివృద్ధి సాధించింది. ఈ శుభ సందర్భంలో మన స్వాతంత్ర్య సమరయోధుల గొప్ప త్యాగాలను మనం తప్పకుండా గుర్తు చేసుకోవాలని ఎస్పీ గారు అన్నారు. దేశ, రాష్ట్ర అభివృద్ధిలో శాంతి భద్రతల ప్రాముఖ్యత ముఖ్యమని "పోలీసు అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యత, నిబద్ధతతో పనిచేయాలనీ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరినీ సమానంగా చూడాలనీ, ప్రతి బాధితుడికి న్యాయం చేయగలిగినప్పుడే మన స్వాతంత్ర్యానికి నిజమైన సార్థకత లభిస్తుందనీ, అలాగే "భారతీయులుగా జన్మించినందుకు మనమందరం గర్వపడాలనీ ప్రతి ఒక్కరూ తమ విధులను అంకితభావంతో నిర్వహించి, ప్రజల మన్ననలు పొందాలి" అని ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం లో భూపాలపల్లి అదనపు ఎస్పీ, ఏ నరేష్ కుమార్, భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు, డీఎస్పీ నారాయణ నాయక్, డిపిఓ ఏవో వసిమ్ ఫర్హాన, జిల్లా పరిధిలోని ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మహానుబావుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం

**-భరత జాతి గౌరాన్ని పెంచేలా పని చేద్దాం -ఎమ్మెల్యే నాగరాజు**





**వర్ధన్నపేట/ఆగస్టు15(జర్నలిస్ట్ వార్త):** దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహానుభావుల త్యాగాలె ఈ నాటి స్వాతంత్ర మని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం 79స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వర్ధన్నపేట పట్టణ కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవానికి పురస్కరించుకుని తెలంగాణ ప్రజలకు, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పరాయి పాలన నుంచి దాస్య శృంఖలాలను తెంచుకుని, స్వేచ్ఛా వాయువులతో భరతమాత స్వయంపాలన దిశగా అడుగులేసి 79 ఏళ్లు గడిపోయాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం సాగిన బలిదానాలు, త్యాగాల చరిత్రను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్మరించుకున్నారు. స్వాతంత్ర్య సమరాన్ని నిరాయుధ, శాంతియుత పద్ధతిలో మహాత్మాగాంధీ నడిపారని కొనియాడారు. ఎందరో యోధులు, మేధావులు చేసిన పోరాట ఫలం స్వాతంత్ర్యం. భిన్నత్వంలో ఏకత్వం మనదేశ విశిష్టత. ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తున్న ఈ ప్రత్యేకతను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. అన్ని వర్గాలను కలుపుకొని వెళ్తూ..సోదరభావంతో మెలుగుదాం. దేశ ఐక్యతను ఇనుమడింపజేద్దాం. భారతీయతను బాధ్యతగా ఇచ్చింది నిన్నటి తరం. భారతీయతను బలంగా మార్చుకున్నది నేటితరం. భరత జాతి గౌరాన్ని పెంచేలా పని చేద్దాం మువ్వెన్నెల జెండాను సగౌరవంగా ఎగరేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మిరాకిల్ మైండ్ పాఠశాల నందు ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**సత్తుపల్లి/ఆగస్టు15(జర్నలిస్ట్ వార్త):** మిరాకిల్ మైండ్ పాఠశాల ఆవరణంలోజెండా పండుగ ఘనంగా నిర్వహించారువిద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలతో, ఆజాదుతిరంగు, భరతమాత, గాంధీ, సుభాష్ చంద్రబోస్ వేషధారణలతో విద్యార్థులు అలరించారు. పాఠశాల చైర్మన్ డెన్ని ఇస్రాయెల్, పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ ఎం రత్నాకర్ రావు మాట్లాడుతూ మన స్వతంత్ర సమరయోధుల త్యాగ ఫలితమే నేటికీ మనము అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వతంత్రంతో జీవిస్తున్నామని ప్రతి ఒక్కరికి దేశభక్తి పెంపొందించేలా, దేశంపై మక్కువ పెరగాలని, నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దాలని భారతదేశాన్ని అగ్రస్థానంలో ఉంచాలంటేప్రతి ఉపాధ్యాయులు, దేశభక్తిని విద్యార్థుల హృదయాలలో నింపాలనిజాతీయ నాయకులను, స్వతంత్ర సమరయోధులను కీర్తించి కొనియాడారు, అదేవిధంగా విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు.




## 79వ స్వతంత్ర దినోత్సవం నర్సంపేట పట్టణంలోని రామాలయం ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శోభ ఘనంగా నిర్వహించారు



**నర్సంపేట/ఆగస్టు15(జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట పట్టణంలోని రామాలయం ప్రాథమిక పాఠశాల, నర్సంపేట-4 అంగన్వాడీ కేంద్ర ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభ ప్రతాకావిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యురాలు నాయిని సునీత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ క్యాతం తేజశ్రీ, ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ సభ్యులు, బూస ప్రవళిక, కొలిపాక సౌమ్య, సాజియా, సూర్యోదయ ఎస్ ఎల్ ఎఫ్ అధ్యక్షురాలు మర్రి రాధిక, భారతి మహిళా మండలి అధ్యక్షురాలు పెరుక కరుణ, మహిళా మండలి నాయకురాలు మండల కాంతమ్మ, ఉపాధ్యాయులు, రవీందర్, వెంకటేశ్వర్లు, పద్మ, అంగన్వాడీ టీచర్స్ నల్లభారతి, గౌసియా, ఆయా సునీత, ఆర్ పి లు రజిత, ఉమ, యూత్ సభ్యులు మేడిద శ్రీనివాస్, దామెర రాజు, నాయిని సతీష్, దండు రాజు, కోమాండ్ల సప్తగిరి, విజయ, సాంబలక్ష్మి, లింగయ్య తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## డాన్ బోస్కో పాఠశాలలో 79 వ వార్షికోత్సవ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**తల్లాడ/ఆగస్టు15(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలంలోని డాన్ బోస్కో పాఠశాలలో ఘనంగా భారతదేశ 79 వ వార్షికోత్సవ స్వాతంత్ర వేడుకలు జరిగినాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్. సుప్రియ , డాన్ బాస్కో పాఠశాల ప్రిన్సిపల్, కరెస్పాండెంట్ ఫాదర్. ప్రదీప్ రెడ్డి డాన్ బోస్కో విచారణ గురువులు ఫాదర్. రాజేష్ , అడ్మినిస్ట్రేటర్ ఫాదర్. రాజీవ్ సంస్థ డీన్ ఫాదర్. సుందర్ డేవిడ్ , ఆక్సిలియం సేవా సదన్ సుపీరియర్ సిస్టర్ కమల పాఠశాల కోఆర్డినేటర్ సిస్టర్ కిరణ్ ఇతర అతిథులుగా వేదికను అలంకరించారు. ఈ వేడుకలు సంప్రదాయ పద్ధతిని తలపించేటట్లుగా పాఠశాల విద్యార్థుల విభాగాలకు ప్రతినిధిగా పాఠశాల ఎస్ పి ఎల్ డెన్నిస్ మారియో మార్చ్ ఫాస్ట్ రూపంలో అతిథులను ఆహ్వానించారు. అనంతరం స్వాతంత్ర ఉద్యమకారుడు, మన జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించి, జాతీయ పతాకావిష్కరణ చేశారు. తదుపరి విద్యార్థులకు ముఖ్య అతిథులు తమ అమూల్యమైన సందేశాన్ని అందజేశారు. ఈ వేడుకలలోని రెండవ భాగంలో విద్యార్థులు కన్నులకు పండుగగా సాంస్కృతి కార్యక్రమాలతో కూడిన దేశభక్తిని తలపించే నృత్యాలను ప్రదర్శించారు. విద్యార్థులు తెలుగు, ఆంగ్లం మరియు హిందీ భాషలలో చక్కని ఉపన్యాసాలతో తమ సందేశాన్ని అలరించారు. ఈ వేడుకలలో ఈ సందర్భమును ఉద్దేశించి నిర్వహించిన చిత్రలేఖన పోటీలో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ బహుమతులను తరగతులవారిగా అందజేశారు. విద్యార్థులకు, అతిథులందరికి మిఠాయిలను పంచిపెట్టి జాతీయ గీతంతో వేడుకలను ముగించారు.



## కిష్టాపురం గ్రామంలో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**సత్తుపల్లి/ఆగస్టు15(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి మండలం, కిష్టాపురం, రెజర్ల గ్రామాలలో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, బీజేపీ మండల అధ్యక్షులు సాలి శివకృష్ణ అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో, నాయకులగూడేం కాలనీలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కార్యదర్శులు నాయుడు రాఘవరావు, సుదర్శన్ మిశ్రా, జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు మాట్లాడుతూ నాయక్ పోడు సామాజిక వర్గానికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశం మోడీ నాయకత్వంలో వేగంగా అభివృద్ధి చెందుతుందని, మోడీ ప్రపంచంలోనే గొప్ప నాయకుడిని, మోడీ ప్రభుత్వం పేదలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ.నరేష్ , ఉపాధ్యక్షులు షేక్ సుబాని, సీనియర్ నాయకులు చీకటి వసంతరావు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త తెలుగు దిన పత్రిక



# సత్తుపల్లి ల్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## ఎమ్మెల్యే రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్




**సత్తుపల్లి/ఆగస్టు15(జర్నలిస్ట్ వార్త):**సత్తుపల్లి పట్టణం, మెయిన్ రోడ్,పోస్ట్ ఆఫీస్ వద్ద రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రాంగణంలో లో జాతీయ జెండా ఆవిష్కరించారు.ఎంఎల్ఏ డాక్టర్ మట్టా రాగమయి, డాక్టర్ మట్టా దయానంద్ ..సత్తుపల్లి పట్టణం-పోస్ట్ ఆఫీస్ రోడ్ లో మైనారిటీ గురుకుల పాఠశాల లో ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తో కలిసి జాతీయ జెండా ఎగరవేశారు.
బస్టాండ్ సెంటర్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మరియు బంజర్ రోడ్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ ఎంఎల్ఏ డాక్టర్ మట్టా దంపతులు ఆవిష్కరణ చేశారు.మున్సిపల్ ఆఫీస్ ముందు మాతృ భూమి కోసం ప్రాణాలు త్యాగం చేసిన భరత మాత ముద్దు బిడ్డల విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి, జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లోప్రభుత్వ ఉద్యోగులు, సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, సత్తుపల్లి ప్రముఖులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







**సత్తుపల్లి/ఆగస్టు15(జర్నలిస్ట్ వార్త):** నారాయణ స్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి ఉత్సాహంతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామమూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఏజిఎం రామ్‌కీ, ఆర్ ఐ క్రాంతి కుమార్, కోఆర్డినేటర్లు ప్రవీణ్, వినోద లక్ష్మి, నీలిమ, అకాడమిక్ డీన్ రవీంద్ర, వైస్ ప్రిన్సిపల్ రమ్య, అనూష, ఏ ఓ జగదీష్, పిఈటీ గోపి రాజ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. పాటలు, నృత్యాల ద్వారా దేశానికి గౌరవం మరియు ప్రేమను వ్యక్తపరిచారు. ఈ వేడుకలు దేశభక్తి జ్వాలలను మరింత పెంచాయి.

# ఉప్పరపల్లిలో ఎరువుల దుకాణం ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు




**వర్ధన్నపేట/ఆగస్టు15(జర్నలిస్ట్ వార్త):**
వర్ధన్నపేట మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎరువుల విక్రయ కేంద్రాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూఎరువులను ప్రాథమిక సహకార సంఘాలు, అగ్రో రైతు సేవా కేంద్రాలు, డిసిఎంఎస్ కేంద్రాలు , ప్రైవేటు దుకాణాల ద్వారా రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అందరు డీలర్లు తప్పనిసరిగా లైసెన్సును కలిగి ఉండాలని ఎరువుల నియంత్రణ చట్టం 1985 నియమ నిబంధనలు పాటిస్తూ, పి ఓ ఎస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని వివరించారు.ప్రతి రైతు దగ్గర నుండి ఆధార్ కార్డు వివరాలను సేకరించి మాత్రమే ఎరువుల విక్రయాలు జరపాలని ఆదేశించారు,అదే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో రైతులకు ఎరువుల కొరత లేకుండా అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, పి.ఎ.సి.యస్ చైర్మన్ కన్నయ్య, వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు,హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగళి వెంకట్ రామ్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆబిడి రాజ్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం,యూత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ప్రతి బాను ప్రసాద్ మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్,జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్న గౌడ్,ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపెల్లి యాదగిరి,మాజీ సొసైటీ చైర్మన్ లక్ష్మా రెడ్డి,నాయకులు మదన్ గౌడ్,జిల్లా నాయకులు శ్రీపాది సతీష్,ఉప్పరపెల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు దాడి రమేష్,,యూత్ నాయకులు ఎలికట్టే చిన్న రాజు,ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య



**వర్ధన్నపేట/ఆగస్టు15(జర్నలిస్ట్ వార్త):** 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ లో శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత స్వతంత్ర యుద్ధంలో అనేక మంది త్యాగాల ఫలితంమె ఈ 79వ స్వతంత్ర దినోత్సవం అని గుర్తు చేశారు. స్వతంత్రం కోసం అమరులైన వీరుల త్యాగాలు మరిచిపోకుండా ప్రతియట ఆగస్టు 15న జాతీయ జెండాను ఎగరవేస్తూ వారిని స్మరించుకోవడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పేద ప్రజల బాగోగుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ ప్రభుత్వాన్ని ముందుకు నడపడం జరుగుతుందన్నారు. రేవంత్ సర్కారులో ప్రజలు సుభిక్షంగా జీవిస్తున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమములో పాక్స్ చైర్మన్ కన్నయ్య,వైస్ చైర్మన్ సిరికొండ కృష్ణా రెడ్డి,మార్కెట్ డైరెక్టర్లు ,ఎండి ఖాజామియా,ఎండి మహమూద్, బచ్చు గంగాధర్ రావు,ఎద్దు శ్రీనివాస్,అంగోత్ నాను నాయక్,మల్యాల దేవేందర్,కాటబోయిన సంపత్,బండి సంపత్ గౌడ్,అల్ల కొమురయ్య,పబ్బతి సంపత్,పుల్లూరి దామోదర్,కర్ర మాలతి రెడ్డి,మార్కెట్ సెక్రెటరీ శ్రీనివాస్ రాజు,సూపర్ వైజర్ బి వెంకన్న ,మార్కెట్ సిబంది తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు ప్రభుత్వం కర్యాలయాలలో 79వ స్వాతంత్ర్య సంబరాలు

## -నూతనంగా ఏర్పడిన కల్లూరు పురపాలక కేంద్రం లో సబ్ కలెక్టర్ కార్యాలయం లో

### నూతన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తొలిసారి జండా ఆవిష్కరణ



**కల్లూరు/ఆగస్టు15(జర్నలిస్ట్ వార్త):**ఖమ్మం జిల్లా,కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోగల సబ్ కలెక్టర్ ఆఫీస్,మున్సిపల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయం,ఎంపీడీఓ ఆఫీస్, ప్రభుత్వం హాస్పిటల్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయాలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ అధికారులు,స్వతంత్ర సమరయోధులు,రాజకీయ నాయకులు, పాత్రికేయులు నడుమ ఘనంగా నిర్వహించారు.ముందుగా స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై డి హరిత జండా ఆవిష్కరణ చేసారు.అనంతరం పురపాలక సంఘం కార్యాలయం ఆవరణలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు, మున్సిపాలిటీ సిబ్బంది నడుమ తిరంగజెండాను మున్సిపాలిటీ మేనేజర్ మద్దిశెట్టి నాగేశ్వరరావు ఎగురవేశారు.నూతనంగా ఏర్పడిన కల్లూరు డివిజనల్ సబ్ కలెక్టర్ కార్యాలయం లో మొట్టమొదటి కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ జండా ఆవిష్కరణ చేసారు,తహసీల్దార్ కార్యలయం లో పులి సాంబశివుడు చేతుల మీదుగా జండా ఎగురా వేశారు,ఎంపీడీఓ కార్యాలయం లో చంద్రశేఖర్ జండా ఎగరావేశారు.ప్రభుత్వం హాస్పిటల్ నందు డాక్టర్ రమేష్, డాక్టర్ నవ్య కాంత్ లు జండా ఆవిష్కరణ చేసారు అలాగే వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు వ్యవసాయం మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి సొసైటీ డైరెక్టర్లు రాజకీయ నాయకులు కార్యకర్తలు నడుమ జాతీయ జెండాను ఆవిష్కరణ చేసి అందరి కి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది,పురపాలక సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది మరియు ప్రభుత్వం హాస్పిటల్ సిబ్బంది, ప్రభుత్వం అధికారులు,వివిధ రకాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్వాతంత్ర సమరయోధులు, ఆటో యూనియన్, ఫోటోగ్రఫీ యూనియన్, స్థానిక ప్రజలు హాజరయ్యారు.

# పద్మశాలి సేవా సంఘంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**హుజురాబాద్/ఆగస్టు15(జర్నలిస్ట్ వార్త):**
పెద్దపాపయ్యపల్లి గ్రామంలో పద్మశాలి సేవా సంఘంలో అధ్యక్షుడు సుంకెనపెల్లి శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు తదనంతరం పద్మశాలి సంఘం సభ్యులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు సంఘంలో కులభాంధవులతో మాట్లాడుతూ పద్మశాలి సంఘం ఏర్పడి 20 సంవత్సరాలు పూర్తి చేసుకుంది ఇక ముందు కూడా ఇలాగే ఐక్యతతో కుల బాంధవులు ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు సంగెం అయిలయ్య, అధ్యక్షులు సుంకెనపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తలకొక్కుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తలకొక్కుల రమేష్, సంయుక్త కార్యదర్శి జడల మోహన్ గౌరవ సలహాదారులు సంగెం వెంకటస్వామి ,కొక్కుల రవిందర్, బొల్లు లింగమూర్తి, లీగల్ అడ్వైజర్ సుంకెనపెల్లి రాము ,కార్యవర్గ సభ్యులు సంగెం భాస్కర్, తలకొక్కుల సమ్మయ్య, కొక్కుల సుధాకర్, కుసుమ సమ్మయ్య, చిదురాల చంద్రమౌళి,గుండేటి వైకుంఠం, చెన్నూరి సాంబయ్య, వేముల వెంకటేష్, జడల రాజమౌళి,సుంకెనపెల్లి సమ్మయ్య ,కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఆనాటి మహనీయుల త్యాగఫలీతమే నేటి స్వతంత్ర దినోత్సవం

## వర్ధన్నపేట సూపర్డెంట్ డాక్టర్ నరసింహ స్వామి...




**వర్ధన్నపేట/ఆగస్టు15(జర్నలిస్ట్ వార్త):**
ఆనాటి మహనీయుల త్యాగఫలీతం వల్లనే నేడు స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం జరుగుతుందని వర్ధన్నపేట సూపర్డెంట్ డాక్టర్ నరసింహ స్వామి అన్నారు. 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్ఎంఓ డాక్టర్ భరత్ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ కార్యక్రమం నిర్వహించగా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ నరసింహ స్వామి స్వాతంత్ర ఉద్యమకారుడు,మన జాతిపిత మహాత్మా గాంధీ, రాజంగం రచయిత బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించి, జాతీయ పతాకావిష్కరణ చేశారు.
అనంతరం వారు మాట్లాడుతూ ఆనాటి మహానుభావుల త్యాగఫలం వల్ల ఈరోజు మనం స్వాతంత్రం సిద్ధించుకొని 79 సంవత్సరాలు అయిందని గుర్తు చేశారు. 1947 ఆగస్టు పదిహేనున భారతదేశం వందల ఏళ్ళ బానిసత్వాన్నుంచి విడుదలయింది. దానికి గుర్తుగా ప్రతి సంవత్సరం ఆగస్టు 15 రోజున జాతీయ జెండాను ఆవిష్కరించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సర్జన్ డాక్టర్ విజయ్, డా, వీరియన్ డాక్టర్ చందు నాయక్, డాక్టర్ విక్రమ్ స్నేహ నర్సింగ్ సూపర్డెంట్ సునీత నాయర్, వసుమతి, పద్మ, ఏకలక్ష్మి. సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలోనే నాణ్యమైన వైద్యం అందుతుంది.

## -క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాం -సూపర్డెంట్ నరసింహా స్వామి






**వర్ధన్నపేట/ఆగస్టు15(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ ఆసుపత్రిలోనే నాణ్యమైన వైద్యం అందుతుందని, యాక్సిడెంట్ జరిగిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించామని వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నరసింహస్వామి అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా మైలారం గ్రామం ప్రధాన రహదారిపై బస్సు లారీ ఢీకొనగా వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి క్షతగాత్రులను తరలించికెనట్లు తెలిపారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి క్షేత్రగాత్రులను తరలించేందుకు ప్రత్యేక అంబులెన్సును ఏర్పాటు చేసి వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నట్లు వివరించారు. మెరుగైన వైద్యం అందించాలని చరవాణి ద్వారా ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజ్ ఆక్సిడెంట్ వివరాలను అడిగి తెలుసుకుని అందుబాటులో ఉంటూ ప్రజలకు క్వాలిటీ వైద్యం అందించాలని ఆదేశాలు ఇచ్చిరన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ కి చేరుకున్న క్షతగాత్రులకు నాణ్యమైన వైద్యం అందించి మెరుగైన వైద్యం కోసం వరంగల్ జిల్లా ఆసుపత్రికి తరలించడం జరిగిందని ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నరసింహస్వామి తెలిపారు.
మైలారం యాక్సిడెంట్ లో హాస్పటల్ ల్లో చికిత్స పొందిన వారు మిట్టపల్లి సుభాష్ (45) తండ్రి పేరు రాములు, గ్రామం ఇల్లంద, వర్ధన్నపేట మండలం వరంగల్ జిల్లా సుంకరి స్వామి (60) తండ్రి పేరు రాములు, గ్రామం ఇల్లంద, వర్ధన్నపేట మండలం వరంగల్ జిల్లా,సంకినేని భీమ్రాజ్ 35 తండ్రి పేరు పెద్ద కొమురయ్య గ్రామం ఇల్లంద, వర్ధన్నపేట మండలం వరంగల్ జిల్లా, ఊరుగొండ ప్రేమ్ కిషోర్ 31 తండ్రి అశోక్, గ్రామం రంగసాయిపేట వరంగల్, పేరు బోయిన సావిత్రి 40 పి వెంకన్న, గ్రామం జయ్యారం మహబూబాబాద్, రావుల విమల 50 భర్త సంపత్ రావు, గ్రామం రాయపర్తి మండలం రాయపర్తి. జరియాల ఎల్లయ్య 45 తండ్రి పేరు పాపయ్య, గ్రామం పంబాపూర్ జిల్లా జయశంకర్ భూపాలపల్లి, ఇంతాజ్ ఖాన్ తండ్రి పేరు ఇస్మాయిల్, గ్రామం అల్వాడ్ రాజస్థాన్ రాష్ట్రం వీరందరికీ వైద్యం అందించామన్నారు. వైద్యం అందించిన వారిలో డాక్టర్ ఆర్ ఎం ఓ భరత్, డాక్టర్ విక్రమ్, డాక్టర్ స్నేహ, నర్సింగ్ సూపర్డెంట్ సునీత, వసుమతి, పద్మ, యాకలక్ష్మి, సిబ్బంది తదితరులు ఉన్నారని తెలిపారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు అందుకున్న సురేష్ బాబు...












**ములుగు/అగస్టు15(జర్నలిస్ట్ వార్త):** 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ములుగు జిల్లా ప్రధాన కార్యాలయంలో జాతీయ పతాకా ఆవిష్కరణ అనంతరం ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు ను మంత్రి సీతక్క, ములుగు కలెక్టర్ దివాకర చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు వరంగల్ జిల్లా లేబర్ కాలానికి చెందిన కొమ్ముల సురేష్ బాబు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి సీతక్క, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇచ్చిన ఈ ప్రశంస పత్రం అవార్డును అందుకొని మరింత బాధ్యతగా ఉపాధ్యాయ వృత్తిలో ముందుకు పోతానని తెలిపారు. ఉపాధ్యాయులు బోధనలో చూపించే అంకితభావం, కృషి,ప్రభావానికి గుర్తింపుగా ఇచ్చే పురస్కారం చెరగని ముద్రగా ఉంటుందని తెలిపారు. తాను ఉపాధ్యాయునిగా గురుకుల పాఠశాలలో

ఉంటూ అనేకమంది విద్యార్థులను ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జ్ఞానం ఎవరి సొత్తు కాదని చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చని సూచించారు. చిన్నతనం నుండే తాను అనేక కష్టాలను ఓర్చుకొని చదువే దైవంగా భావించి ఉద్యోగాన్ని సాధించడం జరిగిందన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపేది కేవలం చదివేనని గుర్తు చేశారు. విద్యార్థి దశలోనే తమ జీవితాన్ని మంచి బాటలో నడుచుకునే విధంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. సమయాన్ని వృధా చేయకుండా చదువుపై దృష్టి సాధించి జ్ఞానాన్ని పొందుకొని ఉద్యోగాలు సాధించే దిశగా పయనించాలని పేర్కొన్నారు. తాను కూడా పేదరికం నుండే విద్యను అభ్యసించి ప్రభుత్వ ఉద్యోగం సాధించానని తెలిపారు. అనేక మంది పేద విద్యార్థులకు తమ వంతు సహాయంగా పుస్తకాలు, పెన్నులు, ఉద్యోగాలకు సంబంధించిన మెటీరియల్స్, పరీక్ష ఫీజులు,అందిస్తూ పేద విద్యార్థులకు తమ వంతు సహకారాన్ని ఎల్లవేళలా అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి విద్యార్థి ముందుకు పోవాలని తెలిపారు. విద్యార్థులు బాధ్యత కలిగిన పౌరుల్లాగా ఉండాలన్నారు. గురుకుల పాఠశాలలో చదివిన



విద్యార్థులు అనేక ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని, కొందరు రాజకీయ నాయకులు, మరికొందరు బిజినెస్ మ్యాన్ గా జీవితాలను కొనసాగుస్తున్నారని గుర్తు చేశారు.

# ఎర్రకోట వద్ద స్వాతంత్ర్య వేడుకలు

## వేడుకలకు దూరంగా రాహుల్, ఖర్గే

**న్యూఢిల్లీ,ఆగస్టు 15,** దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోటపై భారత జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు. అయితే, కాంగ్రెస్ కీలక నేతలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గేలు మాత్రం ఎర్రకోట వేడుకలకు దూరంగా ఉన్నారు. వీరు ఎర్రకోటలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనకపోవటంపై పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. సీటింగ్ సదుపాయాలు సరిగా ఉండవన్న కారణంతోటే ఈ ఇద్దరూ ఎర్రకోటకు వెళ్లలేదని తెలుస్తోంది. గత సంవత్సరం అనుభవాల దృష్ట్యా.. ఈ సంవత్సరం ఎర్రకోటకు వెళ్లటం మానుకున్నారని సమాచారం. అయితే, రాహుల్, ఖర్గేలు ఎర్రకోటకు ఎందుకు వెళ్లలేదన్నా దానిపై కాంగ్రెస్ పార్టీనుంచి ఎటువంటి అధికారిక ప్రకటన లేదు. ఇక, ఈ ఇద్దరు సోషల్ మీడియా వేదికగా దేశ ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాహుల్ తన పోస్టులో.. 'ఈ స్వేచ్ఛ మన స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాల ఫలితం. ఇది స్వాతంత్ర్యం మాత్రమే కాదు.. నిజాయితీ, సమానత అనే పునాదిపై న్యాయం నిలిచేలా.. అద్భుతమైన భారత్‌ను నిర్మించాలనే సంకల్పం కూడా. ప్రతీ హృదయం గౌరవంతో, సోదరభావంతో నిండి ఉండాలి. ఈ అమూల్యమైన వారసత్వ గౌరవాన్ని కాపాడటం మనందరి కర్తవ్యం. జై హింద్, జై భారత్' అని పేర్కొన్నారు. ఖర్గే తన పోస్టులో.. 'మన ప్రజాస్వామ్యం ప్రతిష్టాత్మకంగా భావించే స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వ విలువలకు మనల్ని మనం తిరిగి అంకితం చేసుకోవడానికి స్వాతంత్ర్య దినోత్సవం ఒక పవిత్ర సందర్భం' అని రాసుకొచ్చారు.

# కాశ్మీర్ క్లౌడ్ బరస్ట్ ఘటనలో 60కి చేరిన మృతులు

## మరో వందమందికి తీవ్ర గాయాలు

**శ్రీనగర్,ఆగస్టు 15,** జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 60కి చేరుకుంది. గురువారం అమాంతంగా వరద ఉధృతి రావడంతో ప్రజలు కొట్టుకు పోయారు. ఈ ఘటనలో మరో 100 మందికి గాయాలైనట్లు- సీఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. గల్లంతైన వారి కోసం రెండోరోజు ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. ప్రధాని మోదీ ఫోన్ చేసి పరిస్థితుల గురించి ఆరా తీసినట్లు- చెప్పారు. అయితే, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు- భావిస్తున్నారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటనం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టు-కుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు. అయితే స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఘటనా సమయంలో అక్కడ దాదాపు 1200 మంది ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. కిశ్త్వాడ్‌లో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరం చేయడంలో భాగంగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడకు చేరుకున్నాయి. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్లు వెళ్లడం లేదని అధికారులు వెల్లడించారు. దీంతో సహాయక బృందాలు రోడ్డు మార్గాన్ని ఎంచుకున్నాయన్నారు. పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక స్వచ్ఛంద సంస్థలతోపాటు- దాదాపు 300 మంది సైనిక బృందం రెస్క్యూ ఆపరేషన్‌లో నిమగ్నమైంది. ఇప్పటివరకు లభ్యమైన మృతదేహాల్లో 21 మందిని గుర్తించినట్లు- అధికారులు వెల్లడించారు.

# సూపర్ సిక్స్ .. సూపర్ హిట్

### హామీలన్నీ అమలు చేస్తున్నాం

### అడబిడ్డల గౌరవం పెంచేలా చర్యలు

### ఉచిత బస్సుతో మహిళలు ఎక్కడైనా ప్రయాణించే వీలు

### స్త్రీశక్తి పథకానికి జెండా ఊపిన సిఎం చంద్రబాబు



**విజయవాడ,అగస్టు15(జర్నలిస్ట్ వార్త):** 'సూపర్ సిక్స్' హామీల్లో భాగంగా ఏపీలో కూటమి ప్రభుత్వం మరో కీలక హామీని నెరవేర్చింది. విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ వద్ద ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో 'స్త్రీశక్తి' పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. విజయవాడలో స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణాన్ని సీఎం చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించే ముందు మాట్లాడారు. మహిళలకు ఆర్థిక స్వాతంత్రమే తమ లక్ష్యమన్నారు. ఆడబిడ్డల గౌరవం పెంచేందుకు ఎన్డీయే ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. ఆడబిడ్డలకు మంచి చేశామనే తృప్తి కలుగుతోందన్నారు. రాష్ట్రమంతా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని చెప్పారు. ఈ పథకం ద్వారా 2.64 కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రజల ఆశీర్వాదం ఉన్నంత కాలం దూసుకెళ్తామన్నారు. ఈరోజు గర్వంగా చెబుతున్నా సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయ్యింది. రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. వైకాపా పాలనలో ప్రజలు ఐదేళ్ల పాటు- నవ్వడమే మరిచిపోయారు. ఇంటా, బయట ప్రజలకు ఆనందం లేకుండా పోయింది. ఆడ బిడ్డలకు మహర్దశ వచ్చే వరకు అండగా ఉంటాం అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజు స్త్రీ శక్తి పథకానికి శ్రీకారం చుట్టాం. మహిళలకు మేలు చేస్తున్నామన్న తృప్తి కలుగుతోంది. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించాం. మహిళా సాధికారిత కోసమే డ్వాక్రా, మెప్మా సంఘాలు ఏర్పాటు- చేశాం. ఆర్టీసీ



కండక్టర్లుగా తొలుత మహిళలను తీసుకున్నది మేమే. మహిళలు త్వరలో ఆర్టీసీ డ్రైవర్లుగా కూడా రావాలని కోరుకుంటున్నామని అన్నారు. ఉచిత బస్సు వల్ల 2.62 కోట్ల మంది మహిళలకు లబ్ధి కలుగుతుంది. రాష్ట్రంలో 64 లక్షల మందికి పింఛను ఇస్తున్నాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 'తల్లికి వందనం' ఇస్తున్నాం. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం. మనసుంటే మార్గం ఉంటుందని నిరూపించామని సీఎం చంద్రబాబు అన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగం, వ్యాపారం, ఆలయ దర్శనం.. ఇలా ఏ పనిమీద అయినా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఇకపై ఉచితంగా ప్రయాణించవచ్చు. ఐదు రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించే స్త్రీశక్తి పథకం ఇవాళ్టి నుంచి అమల్లోకి వచ్చిందన్నారు. స్త్రీశక్తి పథకం..పేద, దిగువ మధ్యతరగతి, మధ్యతరగతి కుటు-ంబాలకు ఆర్థికంగా మేలు చేయనుంది. నిత్యం ఉద్యోగాలు, ఉపాధి నిమిత్తం బస్సుల్లో రాకపోకలు జరిపే మహిళలకు ఇకపై ఛార్జీల భారం ఉండదు. ఇంటర్మీడియట్ నుంచి ఉన్నత విద్య వరకు చదువుకునే విద్యార్థినులు బస్ పాస్‌లు కొనాల్సిన అవసరం లేకుండానే బస్సుల్లో రాకపోకలు సాగించవచ్చు. మహిళా రైతులు, వ్యాపారులు, కూలీ చేసుకునేవారు.. తమ గ్రామాల నుంచి దగ్గరలోని పట్టణాలకు ఉచితంగా ప్రయాణించడం ద్వారా ఛార్జీల రూపంలో ఖర్చు మిగులుతుంది. తిరుపతి, అన్నవరం, శ్రీశైలం, సింహాచలం, ద్వారకాతిరుమల, శ్రీకాళహస్తి. విజయవాడ కనకదుర్గమ్మ వంటి ప్రధాన ఆలయాలకు వెళ్లాలనుకున్నా బస్‌ఛార్జీల భారం కారణంగా వెళ్లలేనివారే అధికం. ఇకపై ఇటు-వంటి కుటు-ంబాల్లో మహిళలకు బస్‌ఛార్జీల భారం లేకపోవడంతో.. తక్కువ ఖర్చుతో ఆలయాలకు వెళ్లివచ్చేందుకు అవకాశం ఏర్పడుతోంది. మొత్తంగా స్త్రీశక్తి పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి నెలకు సగటున రూ.4 వేల వరకు ఆర్థికంగా మేలు కలుగుతుందని అంచనా. ఐదు రకాల బస్సుల్లో శుక్రవారం సాయంత్రం నుంచి స్త్రీశక్తి పథకం అమల్లోకి వస్తుంది. అప్పటి నుంచి మహిళలకు జీరో ఫేర్ టికెట్లు- జారీచేస్తారు. మహిళలకు ఇచ్చే టికెట్లపై స్త్రీశక్తి పథకం అని ఉంటుంది. ఎక్కడి నుంచి ఎక్కడికి ప్రయాణిస్తున్నారు.. ప్రయాణ ఛార్జీ ఎంతో ఉంటుంది. ఆ సొమ్మును ప్రభుత్వం రాయితీగా ఇస్తుందని.. ప్రయాణికురాలు చెల్లించాల్సింది సున్నా అని ఉంటుంది. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ-ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచిత ప్రయాణం చేయవచ్చు. కార్యక్రమంలో డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.





